స్ఫూర్తి ప్రదాత బాబూ జగ్జీవన్‌రామ్

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. రాజకీయ నాయకులు, అధికారులు, అనధికారులు జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను కొనియాడారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


టీఎన్జీఓస్ నాయకుడు కేఆర్ రాజ్‌కుమార్, విక్రమ్‌కుమార్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో..


నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ధన్‌రాజ్


నివాళులర్పిస్తున్న ఎస్‌ఎం.ముజీబ్ హుస్సేని


మంగళ్‌హాట్‌లో.. కార్పొరేటర్ శశికళ కృష్ణ, మనోహర్ గైక్వాడ్


ఛత్రినాకలో నివాళులర్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ వర్మ, ఎమ్మార్పీఎస్ నాయకుడు బండి నరేష్


నివాళులర్పిస్తున్న ఎన్‌బీఎస్ అధ్యక్షుడు మధిర సత్యనారాయణ తదితరులు


షేక్‌పేట్ బీజేఆర్ నగర్‌లో..


నివాళులర్పిస్తున్న వీహెచ్, గుజ్జ కృష్ణ తదితరులు


సుల్తాన్‌షాహీలో..

నేడు జియాగూడలో సీతారాముల కల్యాణం

జియాగూడ: జియాగూడలోని సమర్థ నారాయణ ఆశ్రమంలో ఆదివారం సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి ప్రభుదత్త మహారాజ్ తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు. అలాగే జియాగూడ మహంకాళి ఆలయంలో సీతారాముల కల్యాణం ఉంటుందని ఆలయ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు.

గోవధ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

అఫ్జల్‌గంజ్: గోవధ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని బజరంగ్‌సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఆర్.లక్ష్మణ్‌రావు డిమాండ్ చేశారు. గోమాత అభివృద్ధికి, గో ఉత్పత్తులను పెంపొందించేందుకు బజరంగ్‌సేనా ముందుంటుందన్నారు. ఉజ్జయినీలో జరుగుతున్న మహా పాదయాత్రకు గోషామహల్ నుంచి ఎస్ఆర్.లక్ష్మణ్‌రావు అనుచరులతో కలిసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని 100 శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామల, పట్టణాల్లో గోశాలలు ఏర్పాటు చేసి ప్రజలకు గోఉత్పత్తులు అందించేందుకు అందరు ముందుకురావాలన్నారు.

శ్రీనివాసాచార్యులకు అర్చక ఉగాది పురస్కారం



సంతోష్‌నగర్: సంతోష్‌నగర్ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు డాక్టర్ నల్లదీగల శ్రీనివాసాచార్యులు శనివారం త్యాగరాజ గానసభలో జరిగిన కార్యక్రమంలో అర్చక ఉగాది పురస్కారాన్ని మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచార్యులు చేతుల మీదుగా అందుకున్నారు.

రాములోరి కల్యాణానికి బంగారు బాసికాలు



చాంద్రాయణగుట్ట: రాములోరి కల్యాణాన్ని పురస్కరించుకొని లలితాబాగ్ మల్లికార్జుననగర్ విఘ్నేశ్వర సాయి ధామం ఆలయంలో బంగారంతో బాసికాలను తయారు చేయించారు. కమిటీ ప్రధాన కార్యదర్శి పగిళ్ల నరేందర్‌రెడ్డి, కోశాధికారి గుండు శ్రీకాంత్, యువజన ప్రధాన కార్యదర్శి దోటి మనీష్, సభ్యుడు తుమ్మ దేవేందర్ బాసింగాలను సొంతంగా తయారు చేయించి కల్యాణంలో బహూకరించనున్నారు. స్వామి వారి తిరు కల్యాణోత్సవాలలో భాగంగా శనివారం మహిళా భక్తులకు తులసి మొక్కలను పంపిణీ చేశారు. పూజారి గుర్రం బొజ్జన్న పంతులు పర్యవేక్షణలో ఆదివారం స్వామి వారి కల్యాణం కనుల పండువగా జరుగనుంది.

జీఎన్ఐటీఎస్‌లో 'వాలిడిక్టరీ'



గోల్కొండ: కళాశాలల ల్యాబ్‌లు విద్యార్థుల మేధస్సుకు పదునుపెట్టేదిగా సరికొత్త పరిశోధనలకు వేదికలుగా మారాలని ఐఈటీఈ హైదరాబాద్ ఛాప్టర్ చైర్మన్ అశ్వినికుమార్ సంగంకర్ అన్నారు. శనివారం షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఐఈటీఈ ఫోరం ఆధ్వర్యంలో వాలిడిక్టరీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కళాశాల ల్యాబ్‌ల నుంచే విద్యార్థులు అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమేష్‌రెడ్డి, ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్లు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

పుస్తకాల ఆవిష్కరణ


పుస్తకాలను ఆవిష్కరిస్తున్న విహారి తదితరులు

గన్‌ఫౌండ్రీ: జైనీ క్రియేషన్స్, జైనీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత డాక్టర్ ప్రభాకర్ జైనీ రచించిన సమీక్షా వీక్షణం, నాన్న గది పుస్తకాల ఆవిష్కరణ సభ శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి కళారత్న విహారి మాట్లాడుతూ..ఐదేళ్ల క్రితం ప్రచురితమైన సర్దుకున్నారా అనే కథ ఎంతో సంచలనం సృష్టించిందని గుర్తుచేశారు. ఈ కథను త్వరలో సినిమా రూపంలో తీసుకురాబోతున్నట్లు రచయిత ప్రభాకర్ జైని వెల్లడించారు. అనంతరం పుస్తకంపై సమీక్ష చేసిన 61 మంది సమీక్షకులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ చైతన్య, సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, నవ మల్లెతీగ సంపాదకులు కలిమి శ్రీ పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్నాతకోత్సవం



విజయనగర్‌కాలనీ: విజయనగర్‌కాలనీ రవీంద్ర భారతి పాఠశాలలో శనివారం స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏపీ, తెలంగాణ ఇన్‌కమ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ పల్లవి హాజరై యూకేజీ పూర్తి చేసి 1వ తరగతికి వెళ్లే విద్యార్థులకు పట్టాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..విద్యార్థులు చిన్ననాటి నుంచే కలిసిమెలసి చదువుతూ ఐక్యమత్యం పెంపొందించుకోవాలన్నారు. రవీంద్రభారతి పాఠశాలల డీన్ ప్రియామనీష్, డివిజన్ ఇన్‌చార్జి మధు, పాఠశాల ఇన్‌చార్జి సుఖన్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గౌలిపురా: గౌలిపురా గాంధీ విగ్రహం వద్దనున్న ఆరె కటిక సంఘం ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉప్పుగూడ రిపబ్లిక్ ఉన్నత పాఠశాల 1994 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి విద్యాభ్యాసం నేర్పిన గురువులు నవదుర్గ, ఉమాదేవి, పరమేశ్వర్ రెడ్డి హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం జ్ఞాపకాలను గుర్తు పెట్టుకొని విద్యార్థులందరూ ఒకేచోట చేరి ఆత్మీయ సమావేశం నిర్వహించుకోడం సంతోషంగా ఉందన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పతనం ఖాయం


బీజేపీ నాయకులతో దేవర శ్రీనివాస్

గోల్కొండ: తెలంగాణలో కాంగ్రెస్ పతకం ఖాయమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన గుడిమల్కాపూర్‌లో నాయకులతో కలిసి సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ..గత నెలలో జరిగిన పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బీజేపీ తన సత్తా ఏమిటో చూపించిందన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్‌రావు గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌గోపాల్‌రెడ్డి, నామ యాదగిరి, కిషోర్‌సాగర్, శ్రీకాంత్‌సాగర్ తదితరులున్నారు.

శ్రీరామ నవమి వేడుకలకు భారీ బందోబస్తు


ఏసీపీ చంద్రశేఖర్

గన్‌ఫౌండ్రీ: శ్రీరామ నవమి వేడుకలకు అబిడ్స్, బేగంబజార్ పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో భారీ ఎత్తున బందోబస్తును నిర్వహిస్తున్నట్లు అబిడ్స్ డివిజన్ ఏసీపీ ఎ.చంద్రశేఖర్ తెలిపారు. 14 ప్రాంతాల్లో పోలీస్ పికెటింగ్‌లు, ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. 8 ఆలయాల వద్ద కల్యాణాలు, 3 ఆలయాల వద్ద ఊరేగింపులకు పోలీసులు ప్రత్యేక బందోబస్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిఘా చేపడుతామన్నారు.

పవర్ బోర్ పనులు ప్రారంభం



గౌలిపురా: పటేల్‌నగర్ రేణుకాఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో శనివారం కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి పవర్ బోర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఆలయ అవసరాల నిమిత్తం, భక్తుల సౌకర్యార్థం, ఆలయ కమిటీ, బస్తీవాసుల విజ్ఞప్తి మేరకు రూ.2.40 లక్షలతో నూతన పవర్ పనులను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాకెళ్లి సర్వేశ్ కుమార్, అధ్యక్షుడు కాలే శ్రీనివాస్, మధుచారి, డి.శ్రీనివాస్, కృష్ణ, ఇ.విష్ణుచారి, సునీల్, బీజేపీ గౌలిపురా డివిజన్ అధ్యక్షులు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా వసంతోత్సవం


అమ్మవారి పెళ్లికూతురు ముస్తాబులో ముత్యాల శేఖర్‌బాబు కుటుంబీకులు


రాములోరి పెళ్లికొడుకు వేడుకలు నిర్వహిస్తున్న అత్తాపురం శివ గణేష్ గౌడ్ కుటుంబీకులు


వసంతోత్సవంలో రాహుల్‌దాస్ బాబా, ఏసీపీ సయ్యద్ ఫయాజ్

లంగర్‌హౌస్: రాములోరు..జానకీ దేవీల పెళ్లి కుమారుడు, పెళ్లి కూతుర్ల వేడుక వైభవంగా జరిగింది. రెండో భద్రాద్రి లంగర్‌హౌస్ జానకీ సమేత వీర వెంకట విజయరాఘవ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం సందర్భంగా శనివారం వధూవరుల ముస్తాబు వేడుకలు జరిగాయి. ప్రశాంత్ నగర్‌లో సాయిటెక్ పెయింట్స్ ముత్యాల లీలావతి సమక్షంలో సుమలత, శేఖర్ బాబు సీతమ్మ వారి పెళ్లికూతురు ముస్తాబు వేడుకలు వారి గృహంలో నిర్వహించారు. బాపునగర్‌లో అత్తాపురం శివగణేష్ గౌడ్, శ్రీలక్ష్మీ దంపతులు రాముల వారి పెళ్లి కొడుకు ముస్తాబు వేడుకలు వారి గృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలను పీఠాధిపతి 1008 రాహుల్‌దాస్ బాబా ఆధ్వర్యంలో వేదపండితులు రాజనరసింహా చారి నిర్వహించారు. అనంతరం రామాలయంలో సీతారాములకు హరిద్రా (హల్దీ) కార్యక్రమం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. తదనంతరం వసంతోత్సవం కార్యక్రమంలో సీతారాములకు నిర్వహించి, భక్తులు రంగులు చల్లుకొని ఆడిపాడారు.